భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, జనవరి 18: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని బేడా మండపంలో గురువారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

కోదండరాముడి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

దుమ్ముగూడెం, జనవరి 18: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని దాసాంజనేయస్వామి ఆలయం వద్దకు అయోధ్య నుంచి శ్రీరాముని ధర్మరథం గురువారం చేరుకుంది. కోదండ రాముని ఉత్సవ విగ్రహాలను ఆ రథంలో ఉంచి వీధుల్లో అర్చకులు, ఆలయ బాధ్యులు ఊరే గించారు. అర్చకులు గోపాలాచార్యులు, ఆలయ అధ్యక్షుడు వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ విస్తరణకు సర్వే

అశ్వారావుపేట, జనవరి 18: పట్టణంలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణాన్ని మరింత విస్తరించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. కేసీ ఆర్ ప్రభుత్వం సుమారు 1.5 కిలోమీట్లర్ల వరకు సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి రూ.20.25 కోట్ల మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నిధులు తీసుకురావడమే కాకుండా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పనులను విస్తరించాలని మంత్రులు తుమ్మల, పొంగులేటి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రుల ఆదేశాల మేరకు అధికారులు విస్తరణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. మొత్తం 3 కిలో మీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాస్ తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

టేకులపల్లి, జనవరి 18 : లచ్చగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ ఉద్యోగులు, సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను గురువారం కోయగూడెంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

యాసంగి పనులు ప్రారంభం

పర్ణశాల, జనవరి 18: దుమ్ముగూడెం ండలంలోని బండ్రేవు, నల్లబల్లి, కాశీనగరం, సున్నంబట్టి, గౌరారం, మంగవాయిబాడవ, అంజుపాక మొదలగు గ్రామాల్లో యాసంగి సాగు పనులు ప్రారంభమయ్యాయి. మొత్తం సాగు విస్తీర్ణం సుమారు 22వేల ఎకరాలు ఉంటుందని, ఇందులో వరి ఐదువేల ఎకరాల లోపు ఉంటుందని అంచనా.

ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ

కొత్తగూడెం టౌన్, జనవరి 18: పాల్వంచ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్-డయాగ్నస్టిక్ సెంటర్లను వైద్యాధికారుల బృందం గురువారం తనిఖీ చేసింది. రికార్డులను పరిశీలించింది. ఈ బృందంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, డిప్యూటీ డెమో ఎండీ ఫయాజ్ మొయినుద్దీన్, బేబి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 18: టీఎస్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, ఎస్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా పాఠశాలల్లో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించను న్నాయి. ఈ నెల 22న పాఠశాల స్థాయిలో, 29న మండల స్థాయిలో, వచ్చే నెల 13న జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19న ఉమ్మడి జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 26న రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయి. ఈ పోటీల వాల్ పోస్టర్‌ను డీఈవో వెంకటేశ్వరాచారి గురువారం కొత్త గూడెంలో ఆవిష్కరించారు. షేక్ దస్తగిరి, ప్రభాకర్‌రావు, వి.వెంకటేశ్వరరావు, జహంగీర్ షరీఫ్, ఇంద్రసేనారెడ్డి, మాధవరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన

జూలూరుపాడు, జనవరి 18: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం హైదరా బాద్‌కు చెందిన స్టేట్ శాంపిల్ సర్వే కమ్ అసెస్‌మెంట్ యూనిట్ టీం సందర్శించింది. కుష్ఠు వ్యాధికి సంబంధించిన రికార్డులను పరిశీలించింది. వైద్య సిబ్బందితో టీం డిప్యూటీ పీఎంవో సకలారెడ్డి సమావేశమయ్యారు. వైద్యులు అరుణ, వెంకటేశ్వరరావు, గన్యా, రాకేష్, సిబ్బంది రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం

సారపాక, జనవరి 18 : గత నెలలో ఎన్‌ఆర్‌ఎఫ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథ్స్, సైన్స్ విభాగాల్లో ఒలింపియాడ్ పరీక్షలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబ ర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్ గురువారం తెలిపారు. భవ్యశ్రీ, ఆనంద వర్షిని, ప్రవల్లిక, సాయినాథ్, ఆఫీఫా, హర్షిత, ధనుశ్, రాజ్‌దీప్‌రెడ్డి, జ్యోతిర్మయి, శంకర్ కృష్ణ, జీవన్, జగదీశ్, అఫ్సాన్, భవ్యశ్రీ, ఉజ్జయిని, సాత్విక ఎంపికయ్యారు.

పంటల నమోదు ప్రక్రియను పరిశీలించిన అధికారులు

పినపాక, జనవరి 18: మండలంలో పంటల నమోదు ప్రక్రియను గురువారం వ్యవసా యశాఖ అధికారులు పరిశీలించారు. ఈ బయ్యారం, పాతరెడ్డిపాలెం, చింతలబయ్యారం గ్రామాల్లో పర్యటించిన అధికారులు పంట పొలాలు, నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ తాతారావు మాట్లాడారు. పాతరెడ్డిపాలెంలో ఆయిల్‌పామ్ పంటను సాగుచేస్తున్న సానికొమ్ము త్రినాథ్‌రెడ్డి అనే రైతును అధికారులు ప్రోత్సహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అశ్వారావుపేట, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. ఆసుపాక కాలనీకి చెందిన కొర్రి సత్యనారాయణ(25) తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బైక్‌పై అశ్వారా వుపేట బయలుదేరాడు. తిమ్మాపురం సమీపంలో ఏలూరు జిల్లా విజయరాయి గ్రామానికి చెందిన ఇనపర్తి రాజ్‌కుమార్ బైక్‌పై వస్తూ ఎదురుగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సత్యనా రాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. రాజ్‌కుమార్‌కు తీవ్రమైన గాయాలయ్యాయి. స్థాని కులు రాజ్‌కుమార్‌ను చికిత్స కోసం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి ఏలూరు తరలించారు. ఎస్సై శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని సత్యనారాయణ మృతదే హాన్ని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీస్ కమిషనర్‌ను కలిసిన జీఎం

ఇల్లెందు రూరల్, జనవరి 18: ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను గురువారం సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణకు సహకారం అందించాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

28 నుంచి ఒలింపియాడ్ ప్రిలిమ్స్ పరీక్షలు

మణుగూరుటౌన్, జనవరి 18 : సీఆర్.రావు ఏఐఎంఎస్సీఎస్ నిర్వహించే జాతీయస్థాయి ఒలింపియాడ్ పరీక్షలు జనవరి 28, ఫిబ్రవరి 3, 4 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డాక్టర బి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సతీశ్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ విజేత మణి ఎలెవన్ జట్టు

బూర్గంపహాడ్, జనవరి 18: మండలంలోని లక్ష్మీపురంలో యూత్ ఆధ్వర్యంలో మిత్రుడు సతీశ్‌రెడ్డి జ్ఞాపకార్థం 3వ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. గురువారం ఫైనల్‌లో విజేతగా బూర్గంపహాడ్ మణి ఎలెవన్ జట్టు నిలిచింది. జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.20వేల నగదు, ట్రోఫీని మొదటి విజేత జట్టుకు అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన సతీష్ లెవన్ జట్టుకు రూ.13వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.

బాబోయ్... కి'లేడీ'..!



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

పాల్వంచ, జనవరి 18: పట్టణంలోని వనమా కాలనీలో ఉంటున్న ఓ మహిళ.. ఆ చట్టుపక్కల ఆడాళ్లు-మగాళ్లను బెంబేలెత్తిస్తు న్నది. ఆమె నుంచి తమ మగవాళ్లను కాపాడా లంటూ అక్కడి మహిళలు కొందరు గురు వారం పట్టణ ఎస్సై బాణాల రాముకు వినతి పత్రం ఇచ్చారు. అందులోని వివరాల సారాం శమిది..

అక్కడ అసలేం జరుగుతున్నదంటే..

కాలనీలోని ప్రధాన రహదారిలో సమా ధుల ప్రాంగణం ఉంది. అక్కడ ఉంది ఈ కిలాడీ లేడీ ఇల్లు. చూడ్డానికి ఆకర్షణీయంగా ఉంటుంది. మాటలతో 'మంత్రం' వేస్తుంది. అబ్బాయిలు (విద్యార్థులు), యువకులు, ఉద్యోగులతో ఏదో ఒక రకంగా పరిచయాలు పెంచుకుంటుంది. దానిని స్నేహం వరకు తీసు కెళ్తుంది. వారిని తన ఇంటికి పిలిపించుకుం టుంది. వారిని రెచ్చగొడుతుంది. అసలు 'భా గోతం' అప్పుడు మొదలవుతుంది. ఆ ఇంట్లోని రహస్య కెమెరాలు.. అక్కడి దృశ్యా లను చిత్రీకరిస్తాయి. కొద్దిసేపటి తర్వాత ఆమె నేతృత్వంలోని ముఠా అక్కడకు చేరుకుం టుంది. ''ఎందుకు వచ్చారు ఇక్కడికి.? ఏం జరుగుతున్నది..?'' అంటూ హడావుడి చేస్తారు. అప్పటికే బెంబేలెత్తిన ఆ అబ్బాయి/ యువకుడు/ఉద్యోగిని అక్కడే నిర్బంధిస్తారు. పరిస్థితినిబట్టి. 'అవసరమని'అనుకుంటే దాడి కూడా చేస్తారు. మీ 'బాగోతం' వీడియోలు/ ఫొటోలు ఉన్నాయంటూ.. పోలీస్ స్టేషన్‌కు ఈడుస్తామంటూ బెదిరిస్తారు. ఇక్కడి నుంచి క్షేమంగా బయటపడాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. గూగుల్ పే/ఫోన్ పే నుంచి తమ ఖాతాల్లోకి నగదును బదిలీ చేయించు కుంటారు. ఉద్యోగులు తమ కష్టార్జితాన్ని, మిగతావారు తమ ఇంటి పెద్దల డబ్బును ఈమెకు, ఈ ముఠాకు ఇలా 'సమర్పిస్తు న్నారు'. ఆమెపై చర్యలు తీసుకోవాలని ఈ బాధితుల కుటుంబీకులైన మహిళలు ఎస్సై రామును వేడుకున్నారు. ఎస్సై వెంటనే స్పందించారు. ఆ 'కిలేడీ'ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించారు. ఇలాంటి ఆరోపణలు మరోసారి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపిం చారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

చుంచుపల్లి, జనవరి 18: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు గురు వారం చెక్కులు అందించారు. విద్యానగర్‌లోని కమ్మ సత్రంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఎంపీపీ శాంతి, తహసీ ల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసీ ల్దార్ వినయశీల, సర్పంచులు గోవిందు, సుగుణ, రెడ్డి శ్రీను, పద్మ, ఆరిఫ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూనంనేనికి వినతి

కొత్తగూడెం సింగరేణి, జనవరి 18: తొల గించిన సింగరేణి జూనియర్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకునేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరా వుకు ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ గురువారం వినతిపత్రం ఇచ్చారు. జూనియర్ అసిస్టెంట్లు కృష్ణప్రసాద్, వెంకటే శ్వర్లు, రవి, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

కొత్తగూడెం టౌన్, జనవరి 18: ఈ నెల 28 నుంచి కొత్తగూడెంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కరాటే చాంపియన్‌షిప్ జరగ నుంది. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురు వారం ఆవిష్కరించారు.

గంజాయి పట్టివేత : ఇద్దరు అరెస్టు

ఇల్లెందు రూరల్ : గంజాయితో పాటు నిందితులను చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

చంద్రుగొండ, జనవరి 18: గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తు లను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలే కరుల సమావేశంలో మాట్లా డుతూ... ఈ నెల 17న కొత్తగూడెం నుంచి చంద్రుగొండ మీదుగా ఎర్ర గుంట వైపు వెళ్తున్న పల్సర్ బైక్‌ను పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు తనిఖీ చేయగా నాలుగు గంజాయి ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. వాటి బరువు 8 కేజీలు రూ.1.60లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన ఇద్దరిలో ఒకరు కడపకు చెందిన గణేశ్, మరొకరు చిత్తూరు జిల్లాకు చెందిన గోపిమంజునాథ్ లుగా గుర్తించారు. పల్సర్ బండి, రెండు సెల్ పోన్లు సైతం స్వాదీనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బి.పురుషోత్తం, హెడ్‌కా నిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ శివశం కర్, రాంబాబు ఉన్నారు.

ఇల్లెందులో...

ఇల్లెందు రూరల్, జనవరి 18: మండలం లోని బొజ్జాయిగూడెం వద్ద ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ బి.రామ్‌ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. వాహన తనిఖీలు చేపడుతున్న క్రమంలో ఓ బైక్‌ను ఆపి తనిఖీ చేయగా 5.5కేజీల ఎండు గంజాయి లభిం చిందన్నారు. నిందితున్ని విచారించగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌కు చెందిన నందగిరి వరుణ్, ములిగొండ మల్లే శంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలి పారు. ఆంధ్రా ప్రాంతం చింతూరు నుంచి బీబీనగర్‌కు ఎండు గంజాయిని తీసుకెళ్లి అక్కడ విక్రయిస్తామని తెలిపారన్నారు. పట్టు బడిన గంజాయి విలువ రూ,1.50 లక్షలు ఉంటుందన్నారు. 2 ఫోన్లు స్వాధీనం చేసుకు న్నామన్నారు.దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సర్వేశ్వర్, సబ్ ఇన్‌స్పెక్టర్స్ ముబాషీర్ అహ మ్మద్, రమాదేవి, సమిల్లాఖాన్, కె. గోవర్ధన్, సిబ్బంది రవిబాబు, హరీశ్, వెంకట్, హన్మంత్, విజయ్, తులిశ్య పాల్గొన్నారు.

గూడు కూల్చొద్దు.. గోస పుచ్చొద్దు

అధికారులతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ, నాయకులు

రామవరం, జనవరి 18: తమ గూడు కూల్చొద్దని, గోస పుచ్చొద్దని రుద్రంపూర్ ఎస్ఆర్‌టీ ప్రాంత వాసులు ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నారు. వెంకటేష్ ఖని విస్తరణలో భాగంగా రుద్రంపూర్ ఎస్ఆర్‌టీ ప్రాంతంలోగల సింగరేణి క్వార్టర్లను తొలగించాలని యాజమాన్యం నిర్ణ యించింది. దీంతో, అందులో నివసి స్తున్న వారికి ప్రత్యామ్నాయంగా పాత కొత్తగూడెం మ్యాగజైన్ ప్రాంతంలో ఇంటి స్థలాలను గత ప్రభుత్వం కేటాయించింది. దీనిపై కొందరు కోర్టును ఆశ్ర యించి స్టే తెచ్చారు. దీంతో అక్కడి స్థల లబ్ధి దారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నారు. తమ స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి వారు 'ప్రజా పాలన సభ'లో దరఖాస్తులు ఇచ్చారు. తాజాగా, క్వార్టర్ల కూల్చివేత పనులను గురు వారం సింగరేణి సిబ్బంది చేపట్టారు. తాము ఉంటున్న క్వార్టర్లను కూల్చితే ఎక్కడికి వెళ్లా లంటూ ఆ ప్రాంత వాసులు గురువారం ఆందోళనకు దిగారు. చుంచు పల్లి వైస్ ఎంపీపీ మల్లికార్జున్, సీపీఐ నాయకులు బరిగెల వీర స్వామి, బుడిపుడి రవి అక్క డికి చేరుకున్నారు. ''విష యాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్తాం. ఇంతకాలం ఆగారు కదా..! ఇంకొన్నాళ్లు ఆగితే బాగుంటుంది'' అని, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్యాకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయనను 'న మస్తే' వివరణ కోరగా... ''ఏ ఒక్క క్వార్ట రునూ కొత్తగా కూల్చడం లేదు. గతంలో కూల్చిన క్వార్టర్లలోని అసంపూర్ణంగా ఉన్న గోడలను మాత్రమే తొలగిస్తున్నాం'' అని చెప్పారు.

మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

మాట్లాడుతున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ

చంద్రుగొండ, జనవరి 18 : గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికా రులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మద్దుకూరు నుంచి పోకలగూడెం వరకు బీటీరోడ్డుకు రెండు వైపులా చెత్త పెరిగినా పంచాయతీరాజ్ అధి కారులు కనీసం పట్టించుకోకపోవడం సరికా దన్నారు. అధికారుల పనితీరులో మార్పు కన పడాలన్నారు. విద్యుత్‌శాఖ వల్ల అన్ని గ్రామాల్లో ఇబ్బం దులు పడుతున్నామని పలువురు ప్రజాప్రతిని ధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులు సక్ర మంగా పనిచేయాలని, ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలన్నారు. పలు పాఠ శాలల్లో ఉపాధ్యాయులు పనివేళల్లో పోన్లు వాడుతు న్నట్లు పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై ఫిర్యాదు వస్తే సహించే దిలేదన్నారు. అనంతరం సర్పంచ్‌ల సంఘం, కేజీబీవీ ఉపాధ్యాయులు సమస్య లపై వినతులు సమర్పించారు. సమావేశంలో ఎంపీడీవో రేవతి, ఎంపీవో బానోత్ పార్వతి, జడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, పాల్గొ న్నారు.

తుపాకులతో వన్యప్రాణుల వేట

స్థానికుల సహకారంతో బయటి ప్రాంతాల నుంచి వేటగాళ్ల రాక

జీడిమామిడి తోటలో కొమ్మపై దుప్పి తోలు(ఫైల్)

ములకలపల్లి, జనవరి 18 : వేట గాళ్లు తుపాకులతో అడవిని జల్లెడ పడుతున్నారు. స్థానికుల సహకా రంతో పెద్దసంఖ్యలో తుపాకులతో అడవిలోకి చొరబడుతున్నారు. యథే చ్ఛగా వన్యప్రాణులను వేటాడుతూ బలి తీసుకుంటున్నారు. మండలం లోని తాళ్లపాయ సమీపంలో ఓ జీడి మామిడి తోటలో గురువారం తెల్లవా రుజామున కొందరు వ్యక్తులు దుప్పిని వేటాడి మాంసాన్ని పోగులు వేసుకున్న ఆన వాళ్లు కనిపించాయి. అక్కడే దాని చర్మాన్ని వలిచి జీడి చెట్టు కొమ్మపై ఎండబెట్టారు. మండలంలో పలు గ్రామాలు, పంట చేలు అడవికి సమీపంగా ఉండడంతో వేటగాళ్లు స్థానికుల సహకారంతో అడవుల్లో చొరబడి వన్యప్రాణులను అంతమొందించడం దినచ ర్యగా మారిందని పలువురు ఆరోపిస్తు న్నారు. వేటగాళ్లను గుర్తించి చర్యలు తీసుకో వడంతోపాటు వన్యప్రాణులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా తారక రామారావు వర్ధంతి

టేకులపల్లి : నివాళి అర్పిస్తున్న నాయకులు, గుండాల మండలంలో..

జిల్లా వ్యాప్తంగా గురువారం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్ల లోని ఎన్‌టీఆర్ విగ్రహాలకు, పలు చోట్ల ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

రోడ్డు ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

ఆందోళన చేస్తున్న ఓ పండ్ల వ్యాపారి కుటుంబం

పినపాక, జనవరి 18: మండలంలోని ఏడూళ్లబయ్యారం అడ్డరోడ్‌లో కొద్ది రోజు లుగా రోడ్డుకిరువైపులా పలు దుకాణాలను ఏర్పాటు చేసుకున్న వారిని పంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం యంత్రాల సాయంతో తొలగి స్తున్న క్రమంలో ఓ పండ్ల దుకాణం మహిళా కుటుం బం అధికారులతో వాగ్వాదానికి దిగి రోడ్డుపై పడుకుని ఆందోళన నిర్వహించారు. 30సంవత్సరాలుగా క్రాస్‌రో డ్‌లో పండ్ల దుకాణం పెట్టుకుని జీవనం కొన సాగిస్తున్నానని నలుగురు వ్యక్తుల ప్రోద్బ లంతో కావాలని నా షాపును తొలగిస్తున్నా రని ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు మహిళకు సర్దిచెప్పి శాంతింపజే శారు. రోడ్లను ఆక్రమించిన దుకాణాలను ఖాళీ చేయిస్తున్నామని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. యజ మానులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి ఖాళీ చేయిస్తున్నామని తెలిపారు.

ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

కరకగూడెం, జనవరి 18: మండల కేంద్రంలోని పురుగుమందుల దుకాణాల్లో ఏడీఏ తాతారావు గురువారం తనిఖీలు నిర్వ హించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులు కొనుగోలు చేసే వాటికి రశీదు అందించాలన్నారు. ఏవో చటర్జీ, ఏఈవోలు ప్రశాంత్, అనిల్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

22న రామాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం, జనవరి 18 : అయోధ్యలో ఈ నెల 22న జరిగే శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించు కొని భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

21 నుంచి వాలీబాల్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, జనవరి 18: మండలంలోని ములక పాడు పీహెచ్‌సీ వద్దనున్న మైదానంలో ఈ నెల 21 నుంచి 24 వరకు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వ హించనునన్నట్లు సీఐ దోమల రమేష్ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ 20 లోగా పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొ న్నారు. వివరాలకు 9573871492, 87125 66478, 97041 90229నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

వంట తయారీలో జాగ్రత్తగా ఉండాలి

భద్రాచలం, జనవరి 18: ప్రభుత్వ గిరిజన గురుకుల జూనియర్, డిగ్రీ, మినీ గురుకులం, ఈఎంఆర్‌ఎస్‌లలో వంట తయారీలో తయారీదారు(కుక్)లు జాగ్రత్తగా ఉండాలని భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల/ కళా శాల ప్రిన్సిపల్ మెండెం దేవదాస్ అన్నారు. తమ గురుకు లంలోని వంట తయారీదారులకు గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వంట గదిని శుభ్రం చేసిన తరువాతనే వంట తయారీ ప్రారంభించా లని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు.

డైరీ ఆవిష్కరణ

పాల్వంచ, జనవరి 18: తెలంగాణ ఎల్క్ట్రిసిటీ ఎంపా యీస్ యూనియన్ 1104 (టీఈఈ 1104) డైరీ, క్యాలెండర్‌ను కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు గురువారం ఆవిష్కరించారు. అధికారులు వెంకటేశ్వర రావు, శ్రీనివాసమూర్తి, నాయకులు జమ్ముల సీతారామి రెడ్డి, సుధీర్, కేశబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి కథ-కవిత పోటీలు

కొత్తగూడెం టౌన్, జనవరి 18: విద్యార్థులకు కథ, కవిత పోటీలను ఈ నెల 19, 20 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్నట్లు బాలోత్సవ్ కల్చరల్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 8,9,10 తరగతి విద్యా ర్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

పర్ణశాల ఆలయ ఆదాయం లెక్కింపు

పర్ణశాల, జనవరి 18: పర్ణశాల రామాలయం హుండీ ఆదాయాన్ని భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వ ర్యంలో సిబ్బంది గురువారం లెక్కించారు. 276 రోజుల కుగాను మొత్తం రూ.18,52,402 ఆదాయం వచ్చింది. యూఎస్ డాలర్లు-2, 50 కవచాలు వచ్చాయి.

టెండర్ల ఆహ్వానం

మణుగూరుటౌన్, జనవరి 18: సింగరేణి సంస్థ మణు గూరు ఏరియాలోని పీకేఓసీ గనిలో నాన్ ఏసీ 4డబ్ల్యూడీ 1టన్ కెపాసిటీ 4ప్లస్1 సీటింగ్ పిక్‌అప్ వ్యాన్ కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సల గల రమేశ్ గురువారం తెలిపారు.

పార్ట్‌టైం లెక్చరర్లకు ఆహ్వానం

భద్రాచలం, జనవరి 18: తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ బాలుర కళాశాల(మిట్టగూడెం-మణుగూరు)లో పార్ట్ టైం లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణతతో పాటు స్లెట్/నెట్/పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. అర్హత-ఆసక్తిగల వారు ఈ నెల 19,20తేదీల్లో ధ్రువపత్రాలతో కళాశాలకు వెళ్లాలన్నారు.

అయ